అడ్డుపడుతున్న ఆగర్భ శత్రువుకు లొంగకుండా దానిని లొంగదీసుకోవడమే మనిషికి -మనసుకు దేవుడుపెట్టిన గొప్ప పరీక్ష. ఇలాంటి అద్భుతమైన ఆత్మజ్ఞానాన్ని సర్వమానవాళికి బోధించిన ఒకే ఒక మహాత్యాగశీలి, కరుణామయుడు ప్రేమామయుడు 2 వేల సంవత్సరాల క్రితం ఈ భూమి మీదకు మనలాగే దిగివచ్చాడు. ఆయన ఈ లోకంలో జీవించి ఉన్నప్పుడు ఏదో సంపాదించాలని, సంసార సుఖాలను అనుభవించాలని, శరీరాన్ని సుఖపెట్టాలని బ్రతకలేదుగానీ, భూమిమీద జన్మించిన నరులంతా తనలాగే దేవుని పిల్లలని, వారు దేవునియొద్దకు వెళ్ళాలంటే తనలాగే శరీరకోరికలను జయించి బ్రతకాలనీ అందుకు తనే మనందరికి మార్గమై బ్రతికి చూపించాడు. ఈ ప్రజలందరికి ఆ మహాజ్ఞానాన్ని అందించుట కొరకే ఎంతో విలువైన తన ప్రాణాన్ని బలిగా అర్పించి, చనిపోయి సమాధి చేయబడి, తిరిగి మూడవ దినాన దేవునిచేత అక్షయ శరీరంతో లేపబడి నేటి ప్రపంచానికే యుగపురుషునిగా, ప్రభువుగా భూలోకంనుండి దేవలోకానికి వెళ్ళటానికి ఒకే ఒక మార్గదర్శకుడుగా గుర్తింపు పొందాడు. ఆయనే **దేవుని ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు**.

ఈ రోజు మనిషి తన శరీరాన్ని సుఖపెట్టాలని ఎంతటి నేరం చేయుటకైనను వెనుకాడుట లేదు. అయితే, తన కోర్కెలను తీర్చుకోవడానికై నేరం చేస్తే ఈ లోక చట్టమే (పోలీసులు మరియు కోర్టులు) ఊరుకోనప్పుడు మనం నేరంచేస్తే ఆ దేవదేవుడు ఊరుకొంటాడని మీరెలా అనుకొంటున్నారు? ఎందుకంటే మన శరీరం ఈ సృష్టిలోని మట్టినుండి వచ్చినది గనుక చివరికి మట్టిలో మట్టిగా కలిసిపోతుంది. అయితే ఆ తర్వాత వెంటనే వేదన, శిక్ష అనుభవించేది మాత్రం ఆత్మ. ఇలాంటి అతి భయంకరమైన యాతన, బాధలతో కూడిన నరకం నుండి మనుషుల ఆత్మలను **రక్షించి** స్వర్గానికి నడిపించే ఏకైక నాథుడే **యేసుక్రీస్తు ప్రభువు**. ఒకవేళ చనిపోయిన తర్వాత మనకు ఏ జీవితం లేదనుకొంటే భూమిలో పడిన విత్తనం కుళ్ళిపోయి (చనిపోయి) అందులో నుండి మహా వృక్షంగా లేచినప్పుడు, ఒక గొంగళి పురుగు మనకళ్ళ ముందే సీతాకోక చిలుకగా మారి ఎగురుతున్నప్పుడు, సృష్టిలో ఉన్న వీటన్నింటికంటే గొప్పవారమైన మనకు మరో అద్భుతమైన, అసలుసిసలైన పరలోక జీవితం ఏది లేదనుకొంటే వెర్రితనమే అవుతుంది.

**(ఈ కరపత్రం పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోని ఈ దేవోక్తుల సహాయంతో వ్రాయబడింది. ఆదికాండము 2:7, 3:17; యోహాను 6:63, 10:34, 20:17; రోమా 7:18-24; ప్రసంగి 12:7, కీర్తన 16:5, 86:6; గలతీ 5:16-19)**

ఇలాంటి ఎన్నో విషయాలను మీరింకా వివరంగా తెలుసుకోవాలని ఆతృత పడితే ఈ క్రింది అడ్రసులలో ఎల్లవేళలా సంప్రదించండి...

**డా॥ బొంకూరి జాన్** , **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి హైదరాబాద్,**
దేవాలయాలు దేవుణ్ణి ప్రార్థించే స్థలం, HAL, రాఘవేంద్రకాలని,
IOC పెట్రోల్‌బంక్ వెనుక, సుచిత్ర జంక్షన్ దగ్గర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 67,
ఫోన్ : 040-20000700, సెల్ : +91 9440142887,
web: www.bibletechnology.net, ww.instituteofbibletechnology.com
E-mail : bibletechnology@gmail.com
J. Ravi Cell : 9440792192, 9676744233 / 9959372221

**కులం కుళ్ళు - మతం మత్తు - ధనం దగా- మనిషి మాయ - దేవుడే దిక్కు-యేసే మార్గం**





# “ఓ మానవా! ఎవరు నీశత్రువు?!”

(తన కోపమే తన శత్రువు అని కవులన్న మాట తప్పా!?)

అనాది నుండి నేటివరకు అనేకమంది మానవులు ఈ భూమి మీద పుడుతున్నారు, జీవిస్తున్నారు, చనిపోతున్నారు. మనమూ పుట్టాము, మనకూ వయస్సు పెరుగుతుందని సంబరపడిపోయి పుట్టినరోజు గుర్తుతెచ్చుకొని పండుగ చేసుకొంటాంతప్ప మృత్యువు దగ్గరకు చేరిపోతున్నామని ఎంత మంది ఆలోచిస్తున్నారు? ఎందుకంటే ఏదో ఒక రోజు మన కిష్టమున్నా లేకపోయినా ఖచ్చితంగా చనిపోవాల్సిందే గదా! కాబట్టి మనిషి బ్రతికినంత కాలం ఈ భూమి మీద దేనికొరకు బ్రతుకుచున్నాడో ఒకసారి ఆలోచించండి. ప్రతివ్యక్తి ప్రొద్దున లేచిన దగ్గరనుండి రాత్రి పడుకొనే వరకు తన శరీరాన్ని పెంచి పోషించుకోవటానికే కష్టపడతాడు. ప్రతిక్షణం చాలా బిజీ అంటున్నాడు అంటే దేనికొరకు? తన జానెడు పొట్ట నింపడం కొరకేనని చెప్పక తప్పదు. మనిషికి 30, 40, 50, 60 సంవత్సరాలు వచ్చినంతవరకు తన శరీరాన్ని ఎలా సుఖపెట్టాలని ఆలోచిస్తుంటాడు. ఎంత జాగ్రత్తగా చూసుకొంటున్నా తన శరీరం ఎప్పటికి అదేరీతిగా ఉండిపోతుందా? 70, 80 ఏండ్లు వచ్చేసరికి శరీరంపైన ముడతలు, కళ్ళు కనబడవు, చెవులు వినబడవు, పళ్లు ఊడిపోతాయి. రోగాలు రోజురోజుకు ఎక్కువై పోతున్నాయంటే మృత్యువుకు దగ్గరపడుతుందని అర్థం. ఏ మనిషికైనా చివరకు పట్టే గతి ఇదే. మనిషి తన జీవితంలో సంపాదించిన సంపాదనంతా దేనికొరకని ఒక్కసారి ఆలోచిస్తే మన పెద్దలు అనుభవంతో చెప్పినది **“కోటి విద్యలు కూటి కొరకే”** అనే సామెత పచ్చి నిజమేననిపిస్తుంది.

ఈ లోకంలో సామాన్యుడైన పేదవాడు మొదలుకొని ఎంతో చదువుకొని పెద్దపెద్ద ఉద్యోగాలు చేసే వాడైనా, కోటీశ్వరుడైనా, కడుపేదవాడైనా, రౌడియైనా, రాజకీయ

నాయకుడైనా, సన్యాసి, భిక్షువు, పాస్టరు, పూజారి, బాబాలైనా, ముల్లా ఇలా ఎవరైనా తాను జీవితంలో సంపాదించినదంతా తన శరీరంతో పాటు వీలయితే తనవాళ్ళ శరీరాలను పోషించటానికేనని చెప్పక తప్పదు. ఈ శరీరంలో ఉన్న ప్రతి ఒక్కరు ఎప్పటికైనా ఈ శరీరాన్ని వదలి ఈ లోకంలో నుండి మాయం అవ్వాలి. అయితే మనం బ్రతికి ఉన్నప్పుడే ఈ లోకానికి, అందులో జీవిస్తూ ఉన్నవారికి మనం తప్పక అవసరం. మనం చనిపోతే మన పిల్లలకే గానీ, ప్రాణస్నేహితులకే గానీ, అధికార, అనధికార వర్గాలకేగాని చివరకు మన భార్య/భర్తకే గాని ఏ మాత్రం అవసరం లేదు. మన శరీరం **"శవం"**గా మారితే ఇది ఉంటే **"కంపు"** అని సాధ్యమైనంత త్వరలో (అదేరోజు) మనవాళ్ళు దానిని స్మశానానికి తరలిస్తారు. వారికి వీలుగాకపోతే మున్సిపాలిటీ వాళ్ళైనా వచ్చి లాక్కెలుతారు. ఇంత కాలం ఎంతో వ్యయ ప్రయాసాలతో, మోసాలతో, మతాలమత్తులో మరియు ప్రేమతో పెంచి పోషించిన ఈ శరీరం మనతో కలకాలం ఉంటానని ఏనాడైనా మాట ఇవ్వగలదా? ఇవ్వలేదు సరిగదా ఎవరికి తెలియని సమయంలో చివరకు మనకు గూడా చెప్పకుండా మనలను మోసంచేసి తనదారి తను చూసుకొంటుంది అనగా తన జన్మ స్థలమైన ఈ ప్రకృతిలో కలిసిపోతుంది.

నేడు చాలామంది నా భార్య/భర్త, పిల్లలు/తల్లిదండ్రులు, అత్తను కోడలు, కోడలును అత్త, యాజమాన్యం కార్మిక వర్గాన్ని, కార్మిక వర్గం యాజమాన్యాన్ని, ఒక కులం వారిని మరోకులంవారు, అలాగే ఒక మతంవారిని మరో మతంవారు, పక్కింటివారిని లేక ఎదిరింటి వారిని నా (మా) బద్ధ శతృవులండీ అని అంటుంటారు. ఇంకా దేశ నాయకులైతే ప్రతిసారి మన పొరుగు దేశం మనకు శతృవు అని, రాజకీయ పార్టీలయితే తమ ప్రతిపక్షమే మా ప్రథమ శతృవు అని రకరకాలుగా చెప్పటం వింటుంటాం. ఇకపోతే మన కవులు వారి కందుబాటులో ఉన్న మానవ నీతిలో **"తన కోపమే తన శతృవు"** అని అన్నారు. పైన చెప్పిన వాటన్నింటికంటే కవులు చెప్పింది కొంచెం నిజంగానే ఉంది కానీ అంతా నిజం మాత్రము కాదు. ఎందుకంటే ఒక్క కోపం మాత్రమేనా మనశతృవు? కోపం కన్నా దారుణం, భయంకరమైన కామ, మద, మాత్సర్యం, ఈర్ష్య, అసూయ, ద్వేషం, మోసం లాంటి కనిపించిన, కనిపించని అనేకమైన కోరికలకు పుట్టినిల్లు, పుణ్యక్షేత్రం అయిన **"మన శరీరమే మనకు శతృవు"**

ఆ కోపం పుట్టింది మన శరీరంలోనుండేనని మరచిపోకండి. ఎదుటివాడి అభివృద్ధిని చూసి ఓర్వలేని కడుపుమంట నీకెందుకురా? అని కొంతమంది అప్పుడప్పుడు అంటారు. అంటే ఈ లోకంలోని సమస్త మంటలు నీ కడుపులో నుండే వస్తున్నాయన్నమాట. కడప జిల్లాలోనో ఆ పరిసర జిల్లాల్లోనో బాంబులు తయారు అవుతాయని అందరూ అంటారు. అయితే కడపలో నుండి కాదు గాని నీ కడుపులో నుండే అంటే హైడ్రోజన్, న్యూట్రాన్ అణుబాంబుల కన్నా భయంకరమైన మానవ బాంబులు బయటకొస్తున్నాయన్నది పచ్చి నిజం కాదా! ఒక్క క్షణం ఆలోచించండి. ఈ రోజుల్లో మానవుడు సింహాన్ని, గుర్రాన్ని, భయంకరమైన విషనాగులను, తన కన్నా పెద్దదైన ఏనుగును చివరకు ఈ సృష్టిని, అందులో ఉన్న తనలాంటి ఎదుటి మనిషిని కూడా సులువుగా లోబరచుకొనగలడుగాని తన శరీరాన్ని మాత్రం ఎప్పటికీ లోబరుచుకొనలేకపోతున్నాడు. మన అవయవాలలో పుట్టిన కోర్కెలను తీర్చుకొనుటకు ఎంతటి నేరానికైనను, ఎంత మందినైనను అంత మొందించుటకు ఇష్టపడుతున్నదీ, ఆ కోరిక తీరేంత వరకు తాను నిద్రపోనిది నిన్ను నిద్రపోనివ్వనిది ఎవరో తెలుసా? మనం స్వర్గ/పర/దేవ లోకానికి వెళ్ళకుండా అనుక్షణం అడ్డుమొస్తూ మన చేత సమస్త పాపాలను చేయిస్తున్న **మన ఆగర్భ శతృవు** మన శరీరమే అవునా? కాదా? జాగ్రత్తగా ఆలోచించండి.



మనిషి ఈ ప్రపంచంలో ఎంత పెద్ద చెఱువునైనా మట్టితో పూడ్చగలడు కాని తన మంటి కడుపును మాత్రం ఎప్పటికీ నింపలేకపోతున్నాడు. అది సాధ్యమైన పనికూడా కాదు కదా! మనం పుట్టినప్పటి నుండి ఎన్ని వందల బస్తాల బియ్యం తినుంటాం? ఎన్ని వేల గొర్రెలు, కోళ్ళు, చేపలు వగైరా తినుంటాం? పొద్దున్నే తింటే మధ్యాహ్నానికి ఖాళీ, మధ్యాహ్నం తింటే రాత్రికి ఖాళీ, రాత్రి తింటే ఉదయానికి ఖాళీ అయిపోతుంది మరియు పడుకోక ముందే రేపేంతినాలి అనే తపన. ఇలా ఈ మాయ శరీరాన్ని సమాధిలో పూడ్చినంతవరకు లేదా కట్టెలతో కాల్చేంతవరకు మనం ఈ కడుపును ఎల్లవేళలా నింపుతూనే ఉంటాం. ఇలా మనిషి తన జీవిత కాలమంతా ఈ శరీరంకొరకు దాని ఆరోగ్యం కోసం మాత్రమే ఆలోచిస్తుంటాడు కాని ఈ శరీరాన్ని బ్రతికిస్తున్న (నడిపిస్తున్న)మహాశక్తి ఒకటి ఈ శరీరంలోనే దాగి ఉన్నదనే సంగతి మనిషికి తెలియడం లేదు. **"నేను, నేను** అని ఎప్పుడు" అనే **"ఆత్మ"**ఈ శరీరాన్ని నడిపిస్తుందని ఎంత మందికి తెలుసు? మన మాటల్లో ఒక నిజాన్ని పలుకుతుంటాం. అదేంటో తెలుసా? ఎలాగంటే ఇది నా చేయి, నా కన్ను, నా తల, నా కాళ్ళు చివరకు ఇదంతా నా శరీరం అని అంటాం. ఇంతకీ **"నేను/నీవు"** అంటే ఎవరు? నా ఇల్లు అంటే బావుంది అందులో నివసిస్తున్నావు గాబట్టి. నా గడియారం లేదా కళ్ళజోడు అంటే బావుంది అది నీ శరీరానికి వేరుగా అవసరంగా ఉంది. అలాగే నా భార్యా, పిల్లలు అన్నా బాగానే ఉంటుంది కానీ ఇంతకాలం నీతోపాటు నీ చుట్టూ ఉన్నవాళ్ళు కూడా **"నీవే"** అనుకొంటున్న శరీరాన్ని నాది లేక నా శరీరం అంటున్నావు అంటే **ఇంతకీ నీవెవరు?** సోదరీ, సోదరా! ఒకసారి జాగ్రత్తగా లోతుగా ఆలోచించు.

ఉదాహరణకు "శ్రీను" అనే వ్యక్తి మనతోనే తిరిగి చనిపోతే అతనిని చూడటానికి వచ్చిన మనం శ్రీను చనిపోయాడు, మనకిక లేడు, తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయాడు అంటాం. ఇంతకాలం మీరు అనుకొన్న శ్రీను అక్కడే పందిట్లో పడిఉన్నా శ్రీను లేడు అంటారేంటి? అంటే అక్కడ ఉన్నది శ్రీను కాదన్నమాట. అది శ్రీను శరీరం కూడా కాదు శవం మాత్రమే. అందులో శ్రీను ఉండి అది బ్రతికిఉంటే అప్పుడది శ్రీను శరీరం. కాబట్టి శ్రీను అనే పేరుగూడా శరీరానికి కాదుగాని అందులో ఒకప్పుడు ఉండే **'ఆత్మ'**దే ఆ పేరు. 'నేను' అనే మన ఆత్మ తలనుండి అరికాలువరకు మానవ మేధస్సుకు, మరెన్నటికైనా శాస్త్ర ప్రపంచానికి అందని సాక్షాత్తు సర్వేశ్వరుడు, పరమాత్ముడైన దేవుని స్వరూపమే ఈ శరీరంలో ఉన్నది. ఈ ఆత్మ ఎంతటి శక్తివంతమైనదంటే **'ఆత్మ'** ఉన్నప్పుడే ఈ కళ్ళు, ఈ నోరు, ఈ కాళ్ళు చేతులు మిగిలిన అవయవాలన్ని పనిచేస్తాయి. ఆత్మ శరీరాన్ని వదిలిన మరుక్షణం శరీరం ఎందుకు పనికిరాని శవమై దాన్ని కాల్చినా, పూడ్చినా ఏమి అనదు. అదే ఆత్మ ఉన్న శరీరాన్ని అలాచేస్తే ఒప్పుకోదు. పదవుంటేనే మనుష్యుడు గొప్పవాడని ఎలా అంటామో అలాగే ఆత్మ ఉంటేనే ఈ శరీరానికి విలువ, గొప్పదనం.

కనుక ప్రియులారా! మనిషి పుట్టింది తినటానికి, చనిపోవటానికి అనుకొంటే జంతువు పుడుతుంది, తింటుంది, జీవిస్తుంది, చనిపోతుంది. అలాగైతే మనిషికి జంతువుకు ఉన్న తేడా ఏమి లేదా? ఈ ప్రపంచంలో ప్రతి దానిని **"దేవుడు"** మనకొరకు సృష్టించినప్పుడు అవన్నీ ఉచితంగా అనుభవిస్తున్న మనం ఎవరి కోసమో ఆలోచించండి. తనతో రాని, తను కాని ఈ మట్టి శరీరంకొరకే ఎంతో ఆలోచిస్తున్నాడు తప్ప తానై ఉన్న ఆత్మ క్షేమంకొరకు దాని భవిష్యత్తుకొరకు ఏ నరుడు ఏ మాత్రం ఆలోచించుట లేదు. మన పరలోకానికి